## గాయత్రీ ఆలయంలో అఖండ జ్యోతి



దమ్మపేట, నవంబర్ 28: స్థానిక గాయత్రీ ఆశ్రమంలోని అరుణాచల మహదేవ్ మందిర్‌లో మంగళవారం మహా అఖండ జ్యోతి వెలిగింది. ఈ జ్యోతికి ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర మూర్తీజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అఖండ జ్యోతి విశిష్టతను భక్తులకు వివరించారు. ఆవు నెయ్యి ఇచ్చిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## కట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

అశ్వారావుపేట, నవంబర్ 28: కట్నం వేధింపులు భరించలేని వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలానికి చెందిన పొడియం వెంకయ్య కుమార్తె సునీత(23), అశ్వారావుపేట మండలం దురదపాడు గ్రామస్తుడు సున్నం శ్రీనును 2019లో ప్రేమ వివాహం చేసుకుంది. వారి సంసారం ఏడాదిపాటు సాఫీగా సాగింది. ఆ తర్వాత నుంచి ఆమెను కట్నం కోసం భర్తతోపాటు అత్త దుర్గ, మామ రామయ్య వేధించసాగారు. ఇవి మరీ తీవ్రమవడంతో భరించలేక, సోమవారం పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స జరుగుతుండగానే ఆమె మృతి చెందింది. సునీత తండ్రి పొడియం వెంకయ్య ఫిర్యాదుతో కట్నం వేధింపుల కేసు నమోదైంది. స్టేషన్ హౌజ్ ఆఫీసర్ శ్రీకాంత్ దర్యాప్తు చేస్తున్నారు. పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

## లారీ ఢీకొని వృద్ధుడు మృతి

అశ్వారావుపేట, నవంబర్ 28: పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు. స్థానిక నందమూరి నగర్‌కు చెందిన సోమలంక సత్యనారాయణ(60) బట్టల వ్యాపారి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో బట్టలు కొనుగోలు చేసి మంగళవారం వచ్చాడు. బట్టల మూటతో రోడ్డు పక్కన నిల్చున్నాడు. సత్తుపల్లి నుంచి జంగారెడ్డిగూడెం వైపు వెళ్తున్నన్న బొగ్గు లారీ ఢీకొడంతో అతడు అక్కడిక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి ఎస్సై శివరామకృష్ణ తరలించారు. కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## స్వేచ్ఛగా ఓటు వేయండి : ఎస్పీ

కొత్తగూడెం క్రైం, నవంబర్ 28 : సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎస్పీ డాక్టర్ వినీత్ గంగన్న తెలిపారు. ఈ నెల 30వ తేదీన జరుగనున్న పోలింగ్ సందర్భంగా ఎస్పీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. శాంతియుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం మంగళవారం సాయంత్రం నాటికి ప్రచారాలు ముగిశాయన్నారు. రానున్న 48గంటల్లో ఎలాంటి డబ్బు, మద్యం అక్రమ రవాణాకు పాల్పడినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం సుమారు రూ.3.8 కోట్ల నగదు, రూ.19.80 లక్షల విలువ చేసే 1,820 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రూ.68.86 లక్షల విలువ చేసే గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. వీటితోపాటు రూ.1.45 లక్షల విలువ చేసే వెండి, రూ.5.30 లక్షల విలువ చేసే 42క్వింటాల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

## మద్యం అక్రమ విక్రయాలపై ఫిర్యాదు చేయండి

కొత్తగూడెం క్రైం, నవంబర్ 28 : అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే తమకు ఫిర్యాదు చేయాలని జిల్లా ఆబ్కారి అధికారి జానయ్య మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీన జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ముగిసే వరకు మద్యం దుకాణాలు, బార్లు, కల్లుడిపోలు మూసి ఉంచాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుంటారని, ప్రజలు ఏమైనా ఫిర్యాదు చేయాలనుకుంటే జిల్లా ఆబ్కారి కార్యాలయ కాల్‌సెంటర్ 08744-242464 నెంబరుకి చేయాలని కోరారు.

## పోలీసుల కవాతు

వైరాటౌన్, కొణిజర్ల, నవంబర్ 28 : నియోజకవర్గ కేంద్రమైన వైరా, కొణిజర్ల మండలం బస్వాపురంలో అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలు పరిరక్షించాలని కోరుతూ పోలీసులు మంగళవారం కవాతు నిర్వహించారు. ఈ కవాతులో సీఆర్‌పీఫ్, మధ్యప్రదేశ్ పోలీసులు, స్థానిక పోలీస్ సిబ్బంది కవాతులో పాల్గొన్నారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా శాంతియుతంగా ఓటుహక్కును వినియోగించు కోవాలని తెలిపారు. ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు ఓటర్లలో ధైర్యాన్ని పెంపొందించేందుకు పోలీసు కవాతు నిర్వహించారు. వైరా సీఐ సాగర్, ఎస్సై మేడా ప్రసాద్, సిబ్బంది, కొణిజర్ల ఎస్సై జే.శంకర్‌రావు, సీఆర్‌పీఎఫ్, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు.



అశ్వారావుపేట రూరల్: మల్లాయిగూడెంలో బీఆర్‌ఎస్ ర్యాలీ



అన్నపురెడ్డిపల్లి: ప్రచారం నిర్వహిస్తున్న బోయినపల్లి సుధాకర్‌రావు

# మరోసారి..

**ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి**

**మరింతగా అభివృద్ధి చేస్తా..**

**బీఆర్‌ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు**



చంద్రుగొండ: ఇంటింటి ప్రచారంలో మెచ్చా నాగేశ్వరరావు

చంద్రుగొండ, నవంబర్ 28: తనకు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశమిస్తే.. నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని ఓటర్లకు బీఆర్‌ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. చంద్రుగొండ గ్రామంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిస్తాయని అన్నారు. పార్టీ మ్యానిఫెస్టోలోని హామీలను వివరించారు.

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 28: మండలంలోని భీముని గూడెం, కొండాయిగూడెం మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నాయకులు సడియం వెంకటేశ్వర్లు, చంటి, రాఘవులు పాల్గొన్నారు.

చంద్రుగొండ, నవంబర్ 28: మెచ్చా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ మండలంలోని తిప్పనపల్లి పంచాయతీలో మంగళవారం జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ రసూల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు-ప్రజాప్రతినిధులు గాదె లింగయ్య, గుగులోత్ రమేష్, కళ్లెం వెంకటేశ్వర్లు, అంచ కృష్ణ, అంచ సత్యన్నారాయణ, రామిశెట్టి సరళ, సుంకర రామారావు, సయ్యద్ గఫార్‌మియా, జ్యోతి దర్గయ్య, సయ్యద్ రఫీ, అంచ శ్రీను, రామిశెట్టి బాల, పసుపులేటి క్రాంతి కుమార్, యశ్వంత్, సయ్యద్ యాకూబ్, సయ్యద్ దావూద్, షేక్ రిజ్జు, జలీల్, సత్తార్, షఫీ,. జానీ, ఆసిఫ్, మట్ల తిరుపతయ్య, ధరావత్ ఉప్పలయ్య, ధరావత్ రవికుమార్ పాల్గొన్నారు.

అశ్వావుపేట రూరల్, నవంబర్ 28: మండలవ్యాప్తంగా మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు-ప్రజాప్రతినిధులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిర్రం వెంకటేశ్వరావు, నల్లపు లీలాప్రసాద్, జుజ్జూరి వెంకన్నబాబు, బొల్లుకొండ చెన్నరావు, చిన్నంశెట్టి వెంకట నర్సింహం, నిర్మల పుల్లారావు, నులకాని శ్రీను, పుట్టా సత్యం, తల్లాడి వెంకటేశ్వరరావు, ప్రభాకర్, రాంబాబు, కె నాగేశ్వరరావు, నవీన్, చంద్రకళ, సక్రు, మడకం నాగేశ్వరరావు, స్వరూప, బాబురావు, ఆవుల చిన్ని, సురేష్ పాల్గొన్నారు.



చంద్రుగొండ: తిప్పనపల్లిలో నాయకుల ప్రచారం



అశ్వారావుపేట రూరల్: ఉట్లపల్లిలో నాయకుల ప్రచారం




అశ్వారావుపేట, నవంబర్ 28: బంగారు తెలంగాణ నిర్మాణ లక్ష్యంతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతంగా అభివృద్ధి, సంక్షేమ ఫథకా లు చేపట్టింది. మూడోసారి హ్యాట్రిక్ విజయం దిశగా దూసుకెళ్తున్నది. అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత మె రుగ్గా ప్రజలకు అందించేందుకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన మ్యా నిఫెస్టోకు ప్రజల్లో పూర్తి హర్షామోదం వ్యక్తమైంది. ఇది, ఈ ఎన్నికల్లో ప్రతిఫలించనుంది. ఈ మ్యానిఫెస్టోలో కొన్నింటిని రేఖామాత్రంగా పరిశీలిద్దాం.

### రూ.16వేలకు 'రైతుబంధు'

2018లో రైతుబంధు పథకం మొదలైంది. ఎకరాకు రెండు దఫాలుగా రూ.5వేల చొప్పున మొత్తం రూ.10వేలు ఇస్తున్నది. దీనిని రూ.15వేలకు పెంచుతానని బీఆర్‌ఎస్ ప్రకటించింది.

### రూ.400కే గ్యాస్ సిలిండర్

ఒకప్పుడు రూ.500 లోపు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర.. క్రమంగా పెరుగుతూ ఇప్పుడు రూ.1150కు చేరింది. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇది భారంగా మారింది. ఈ వర్గాల ప్రజలకు రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని బీఆర్‌ఎస్ ప్రకటించింది.

### ఆసరా పెన్షన్ రూ.5,016

వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసరా పింఛన్‌ను కేసీఆర్ ప్రభుత్వం ముందుగా రూ.1000 ఇచ్చింది. ఆ తర్వాత దీనిని రెండోసారి రూ.2,016 చేసింది. దివ్యాంగుల పింఛన్‌ను రూ.3,016కు పెంచింది. దీనిని దశలవారీగా రూ.5,016, రూ.6.000కు పెంచుతామని బీఆర్‌ఎస్ ప్రకటించింది.

### సౌభాగ్యలక్ష్మి ద్వారా రూ.3వేలు

పేద మహిళలకు ఆర్థిక సాయం అందించేందుకు సౌభాగ్యలక్ష్మి పథకాన్ని బీఆర్‌ఎస్ ప్రకటించింది. దీని కింద నెలకు రూ.3వేలు ఇస్తుంది.

### అన్నపూర్ణతో సన్న బియ్యం

రేషన్ దుకాణాల ద్వారా తెల్ల కార్డుదారులకు సన్న బియ్యం ఇచ్చేందుకు 'అన్నపూర్ణ' పథకాన్ని బీఆర్‌ఎస్ ప్రకటించింది. ఇప్పుడు ఇస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం ఇవ్వనుంది.

### రూ.5 లక్షల బీమా

రైతులకు మాదిరిగా మహిలలకు కూడా బీమా సదుపాయం కల్పించాలని బీఆర్‌ఎస్ నిర్ణయించింది. ఇందుకోసం 'కేసీఆర్ బీమా-ప్రతి ఇంటికి ధీమా' పథకాన్ని ప్రకటించింది. తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలన్నీ ఈ పథకానికి అర్హులేనని చెప్పింది.

### అగ్రవర్ణ పేదలకు గురుకులాలు

గ్రవర్ణాలకు చెందిన పేద కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. వారికి కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్య అందించేందుకు గురుకులాలను ఏర్పాటు చేస్తామని బీఆర్‌ఎస్ ప్రకటించింది. ఒక్కో విద్యార్థికి ఏటా సుమారు రూ.1.25 లక్షలు వెచ్చిస్తామని చెప్పింది.

## మమ్మల్నే గెలిపిస్తారు

బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాగానే.. మ్యానిఫెస్టోలోని పథకాలను అమలు చేస్తుంది. ఇప్పటివరకూ కేసీఆర్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు చూశారు. సంతృప్తిచెందారు. మళ్లీ గెలిస్తే ఏం చేస్తుందో కేసీఆర్ ప్రకటించారు. ఇది ప్రజల్లోకి దూసుకెళ్లింది. వారి ఆదరణను చూరగొంది. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఘన విజయం సాధించబోతున్నది.

**- మెచ్చా నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్ అభ్యర్థి**



మ్యానిఫెస్టోను వివరిస్తున్న మెచ్చా